# అపోస్తలుడైన సౌలు సున్నతి పొందమని ఎక్కడైనా బోధలు చేసాడా? చెయ్యలేదే? అవసరం లెద్దని చెప్పాడు: ఈ వాక్యాలు చదవండి.

ఆయన యూదుడు గనుక ఆయనకు చిన్నప్పుడే 8వ దినముననే సున్నతి చేసారు అని చెప్పాడు తప్ప నాకులా మీరు కూడా సున్నతిపొందండి అని చెప్పలేదు.
(ఫిలిప్పీ 3:5 ఎనిమిదవదినమున సున్నతి పొందితిని, ఇశ్రాయేలు వంశపువాడనై, బెన్యామీను గోత్రములో పుట్టి హెబ్రీయుల సంతానమైన హెబ్రీయుడనై, ధర్మశాస్త్రవిషయము పరిసయ్యుడనై,)

అ.కార్య 15:1- అపోస్తలుడైన సౌలు బర్నబాలు సున్నతికి ఎందుకు వ్యతిరేకముగా వారితో విశేష వివాదము చేసారు?

అ.కార్య 15:23,24 ప్రకారము అంతియొకయా, సిరియా, కిలికియలోని అన్యజనులకు సున్నతి పొందనవసరం లేదని ఎందుకు పత్రిక వ్రాసి పంపించారు?

గలతీ 2:3 అన్యుడైన తీతును ఎందుకు సున్నతి చెయ్యించుకోమని చెప్పలేదు?
(గలతి 2:3 అయినను నాతోకూడనున్న తీతు గ్రీసు దేశస్థుడైనను అతడు సున్నతి పొందుటకు బలవంతపెట్టబడలేదు.)

అ.కార్య 21:21 అన్యజనులలో ఉన్న యూదులు తమ పిల్లలకు సున్నతి చేయకూడదనియు, మన ఆచారముల చొప్పున నడువకూడదనియు నీవు చెప్పుటవలన వారందరు మోషేను విడిచిపెట్టవలెనని నీవు బోధించుచున్నట్టు వీరు నిన్నుగూర్చి వర్తమానము వినియున్నారు.

రోమీయులకు 2:28 బాహ్యమునకు యూదుడైనవాడు యూదుడు కాడు; శరీరమందు బాహ్యమైన సున్నతి సున్నతికాదు.

రోమీయులకు 2:29 అయితే అంతరంగమందు యూదుడైన వాడే యూదుడు. మరియు సున్నతి హృదయ సంబంధమైనదై ఆత్మయందు జరుగునదే గాని అక్షరమువలన కలుగునది కాదు. అట్టివానికి మెప్పు మనుష్యులవలన కలుగదు యెలోహీం వలననే కలుగును.

Bro. Isaac E. Kusuma

రోమీయులకు 3:30 దేవుడు ఒకడే గనుక, ఆయన సున్నతిగలవారిని విశ్వాసమూలముగాను, సున్నతిలేనివారిని విశ్వాసముద్వారాను, నీతిమంతులనుగా తీర్చును.

రోమీయులకు 4:10 మంచిది; అది ఏ స్థితి యందు ఎంచబడెను? సున్నతి కలిగియుండినప్పుడా సున్నతి లేనప్పుడా? సున్నతి కలిగియుండినప్పుడు కాదు సున్నతి లేనప్పుడే.

1 కోరింథీ
========

1 కోరింథీయులకు 7:19 యెలోహీం ఆజ్ఞలను అనుసరించుటయే ముఖ్యము గాని సున్నతి పొందుటయందు ఏమియు లేదు, సున్నతి పొందక పోవుటయందు ఏమియులేదు.

గలతియులకు
==========

గలతియులకు 2:3 అయినను నాతోకూడనున్న తీతు గ్రీసు దేశస్థుడైనను అతడు సున్నతి పొందుటకు బలవంతపెట్టబడలేదు.

గలతియులకు 5:2 చూడుడి; మీరు సున్నతి పొందినయెడల మెస్సీయ వలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను.

గలతియులకు 5:6 యషువ మెస్సీయ నందుండువారికి సున్నతిపొందుటయందేమియు లేదు, పొందకపోవుటయందేమియు లేదు గాని ప్రేమవలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగును.

గలతియులకు 5:11 సహోదరులారా, సున్నతి పొందవలెనని నేనింకను ప్రకటించుచున్నయెడల ఇప్పటికిని హింసింపబడనేల? ఆ పక్షమున మ్రాను విషయమైన అభ్యంతరము తీసివేయబడునుగదా?

గలతియులకు 6:12 శరీరవిషయమందు చక్కగా అగపడగోరువారెవరో వారు తాము మెస్సీయ యొక్క మ్రాను విషయమై హింసపొందకుండుటకు మాత్రమే సున్నతి పొందవలెనని మిమ్మును బలవంతము చేయుచున్నారు

గలతియులకు 6:13 అయితే వారు సున్నతిపొందినవారైనను ధర్మశాస్త్రము ఆచరింపరు; తాము మీ శరీరవిషయమందు అతిశయించు నిమిత్తము మీరు సున్నతి పొందవలెనని కోరుచున్నారు.

Bro. Isaac E. Kusuma

గలతియులకు 6:15 క్రొత్తసృష్టి పొందుటయే గాని సున్నతిపొందుటయందేమియు లేదు, పొందకపోవుటయందేమియు లేదు.

ఫిలిప్పీ

====

ఫిలిప్పీయులకు 3:3 ఎందుకనగా శరీరమును ఆస్పదము చేసికొనక యెలోహిం యొక్క ఆత్మవలన ఆరాధించుచు, మెస్సీయ యషువ నందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము.

ఫిలిప్పీయులకు 3:5 ఎనిమిదవదినమున సున్నతి పొందితిని, ఇశ్రాయేలు వంశపువాడనై, బెన్యామీను గోత్రములో పుట్టి హెబ్రీయుల సంతానమైన హెబ్రీయుడనై, ధర్మశాస్త్రవిషయము పరిసయ్యుడనై,

కొలస్సీయులకు

==========

కొలస్సీయులకు 3:11 ఇట్టివారిలో గ్రీసుదేశస్థుడని యూదుడని భేదము లేదు; సున్నతి పొందుటయని సున్నతి పొందక పోవుటయని భేదము లేదు; పరదేశియని సిథియనుడని దాసుడని స్వతంత్రుడని లేదుగాని, మెస్సీయే సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడు.

తీతుకు

=====

తీతుకు 1:10 అనేకులు, విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరుబోతులును మోసపుచ్చువారునై యున్నారు.

Bro. Isaac E. Kusuma